## కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారు



మాట్లాడుతున్న బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 28 : కాంగ్రెస్ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని.. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని బీజేపీ రాష్ట్ర ఈసీ సభ్యుడు, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో నేడు (గురువారం) జరిగే బీజేపీ విజయ సంకల్పయాత్రలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని రామకృష్ణ తెలిపారు. బుధవారం బోర్డు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బోయిన్‌పల్లి జీవీఆర్ గార్డెన్ నుంచి ఉదయం 10 గంటలకు ప్రారంభమై నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధిలో దూసుకెళ్తున్నదన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ టిక్కెట్ కోసం బీజేపీ నుంచి 33 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని, అందులో తాను కూడా ఉన్నానని వెల్లడించారు.

# లష్కర్‌లో..ఆక్రమణలు

● పట్టించుకోని ట్రాఫిక్, టౌన్ ప్లానింగ్ అధికారులు ● పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు



లష్కర్ కింగ్స్ దర్బార్ రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లపై వెలిసిన దుకాణాలు



ఫుట్‌పాత్‌లు ఆక్రమణలు కావడంతో రోడ్డుపైనే నడక సాగిస్తున్న పాదచారులు

బేగంపేట్, ఫిబ్రవరి 28: వ్యాపార, వాణిజ్య కేంద్రాలకు నిలయం లష్కర్. అలాంటి ప్రాంతంలో పాదచారులు, వాహనదారులు నడవలేని పరిస్థితులు నెలకొన్నాయి. దుకాణాల ఎదుట ఫుట్‌పాత్‌లు కనిపించకుండా పోయాయి. ప్రధానంగా లష్కర్‌లో రోడ్లు, ఫుట్‌పాత్‌లను బడా బాబులు, దుకాణాల యజమానులే ఆక్రమిస్తున్నారు. చిన్న గల్లీ రోడ్డును కూడా వదలకుండా అక్రమార్కులు వాటిని ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నారు. బేగంపేట్ సర్కిల్ పరిధిలోని మోండామార్కెట్, రాంగోపాల్‌పేట, బేగంపేట ప్రాంతాల్లో పాదచారులు ఫుట్‌పాత్‌లపై నుంచి నడవడానికి వీలు లేకుండా పోయింది. అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత దారుల్లోనూ ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు సాగిస్తున్నారు.

### రద్దీ ప్రాంతాల్లో కానరాని ఫుట్‌పాత్‌లు..

సికింద్రాబాద్‌కు అనుసంధాన ప్రాంతాలైన రైల్వేస్టేషన్ మొదలుకొని మోండా మార్కెట్, బండిమెట్, సుభాష్‌రోడ్, రాణిగంజ్,రాంగోపాల్‌పేట, ఎస్‌రోడ్, ఆర్పీరోడ్డు, ఎంజీ రోడ్డు, టుబాకో బజార్,ఎస్పీరోడ్డు, జనరల్ బజార్, మినిస్టర్ రోడ్డు, బేగంపేట ప్రకాశ్‌నగర్, పీజీ రోడ్డు ప్రాంతాల్లో జన సంచార, వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఉన్న ప్రాంతాలు. ఈ ప్రాంతాలకు వేల మంది వినియోగదారులు వస్తుంటారు. హోల్‌సేల్ అండ్ రిటైల్ మార్కెట్‌లు కొనసాగుతుంటాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లతో పాటు రోడ్లను కూడా ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తుంటారు. పాదచారులు ఇబ్బందులు పడుతున్నా.. తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా సంబంధిత అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అయితే ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకునేవారు.

### ఫిర్యాదులు వస్తే వెంటనే తొలగిస్తాం

బేగంపేట్ సర్కిల్ పరిధిలో రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించినట్టు ఫిర్యాదులు వస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించాల్సి వస్తే కోర్టు అనుమతితోనే తొలగిస్తాం.

**- క్రిష్టఫర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ**

## స్పెషల్ డ్రైవ్ చేపడుతాం..

● ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు



బోర్డు కార్యాలయంలో సీఈఓ మధుకర్ నాయక్‌తో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 28: కంటోన్మెంట్ నియోజకవర్గంలో రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నార్త్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు అన్నారు. బుధవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో ఏసీపీ శంకర్ రాజు బోర్డు సీఈఓ మధుకర్ నాయక్‌ను కలిసి కంటోన్మెంట్ లోని పలు రహదారులు, రోడ్ల ఆక్రమణలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ...రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కంటోన్మెంట్‌లో త్వరలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపడుతామన్నారు.

## ప్రొఫెసర్ గణేశ్ పదవీ విరమణ..సన్మానం



ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్ గణేశ్ పదవీ విరమణ సందర్భంగా ఆయన ఆత్మీయ సన్మాన సభను బుధవారం సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాలలోని రూం నెంబర్ 133లో నిర్వహించిన ఈ సమావేశంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సోషియలాజికల్ సొసైటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ నీలా రాములు, టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, మాజీ ఇన్‌చార్జి చైర్మెన్ ప్రొఫెసర్ చింత సాయిలు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ సభ్యుడు డాక్టర్ బోయిళ్ల విద్యాసాగర్, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

**- ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 28**

## టైలర్లు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి

అమీర్‌పేట్, ఫిబ్రవరి 28 : కాలానుగుణంగా వస్తున్న మార్పులపై టైలర్లు తమ నైపుణ్యాన్ని పెంచుకుని ముందుకుసాగాలని సనత్‌నగర్ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ నజీర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ టైలర్స్ డేను పురస్కరించుకుని బుధవారం సనత్‌నగర్ వినాయక్ గ్రౌండ్స్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టైలరింగ్ మెషిన్ సృష్టికర్త విలియమ్ ఎల్లాస్ హోవె చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ నజీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు బి.రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సమీఉల్లా, కోశాధికారి పి.కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి బి.ఝాన్సీరాణిలతో పాటు అసోసియేషన్ ప్రతినిధులు, సనత్‌నగర్‌కు చెందిన టైలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



టైలర్స్ డే వేడుకల్లో సనత్‌నగర్ టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

## సరిపడా హాస్టళ్ల కోసం స్థల పరిశీలన

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 28 : వైద్య విద్యార్థుల హాస్టళ్ల స్థితిగతులను పరిశీలించేందుకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ ఎన్.వాణి, బుధవారం సికింద్రాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీని సందర్శించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రమేశ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్, గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు, హాస్టల్ వార్డెన్, టీఎస్ఎంఎస్ఐడీసీ అధికారులు కలిసి బాయ్స్, గర్ల్స్ హాస్టళ్లను పరిశీలించారు. గతంలో 40 శాతం మంది విద్యార్థులకు మాత్రమే హాస్టల్ వసతి ఉండాలనే నిబంధన ఉండేది. తాజాగా, నేషనల్ మెడికల్ కౌన్సిల్ 75 శాతం మంది విద్యార్థులకు తప్పనిసరిగా హాస్టల్ వసతి కల్పించాలని కొత్త నిబంధన విధించారు. ఈ మేరకు గాంధీ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్,పీజీ విద్యనభ్యసిస్తున్న మొత్తం 1454 విద్యార్థులకు సరిపడా హాస్టల్ వసతి కోసం స్థల పరిశీలన చేశామని డీఎంఈ డాక్టర్ వాణి తెలిపారు.



గాంధీ మెడికల్ కాలేజీ ఆవరణలో స్థల పరిశీలన చేస్తున్న డీఎంఈ డాక్టర్ వాణి, టీఎస్ఎంఐడీసీ అధికారులు

## నాలా పూడికతీత పనులు



నాలాలు పొంగి మురుగు నీరు రోడ్లపైకి రాకుండా అధికారులు చర్యలు చేపట్టారు. దానిలోభాగంగా సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని బ్రాహ్మణ బస్తీలో ఉన్న నాలాలను సంబంధిత అధికారులు పారిశుద్ధ్య సిబ్బందితో నాలుగు రోజులుగా పూడికతీత పనులు చేపట్టారు. బుధవారం కూడా నాలాల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగిస్తున్నారు. అంతేకాకుండా ఇక నుంచి నాలాలు పొంగి పొర్లకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**- సికింద్రాబాద్, ఫిబ్రవరి 28**

## నివాళి..



అమీర్‌పేట్ బీజేఆర్‌నగర్ –2 అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, అమీర్‌పేట్ హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు ఎన్.అనిల్‌కుమార్ మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని బుధవారం ఉదయం భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, బీఆర్ఎస్ నాయకులు సంతోష్ మణికుమార్, కూతురు నర్సింహ, కట్టా బలరామ్ ఉన్నారు.

**- అమీర్‌పేట్, ఫిబ్రవరి 28**

## పనులు పూర్తి చేయాలి



ఈఈ ఆశాలతతో మాట్లాడుతున్న మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత

అడ్డగుట్ట, ఫిబ్రవరి 28 : డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎమ్‌సీ ఈఈ ఆశాలతను మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత కోరారు.

బుధవారం సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎమ్‌సీ కార్యాలయంలో ఈఈని కలిసిన కార్పొరేటర్ పలు పెండింగ్ సమస్యలపై చర్చించారు. అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి ప్రజా అవసరాలకు అనుగుణంగా వారికి అందుబాటులోకి తీసుకురావాలని కోరినట్లు ఆమె తెలిపారు.




## సర్టిఫికెట్లు అందజేత

అమీర్‌పేట్, ఫిబ్రవరి 28 : కమ్మ సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రొఫెషనల్ స్టడీస్ ద్వారా కంప్యూటర్ బేసిక్స్‌లో 60 రోజులు ఉచిత శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు బుధవారం అమీర్‌పేట్ కమ్మ సంఘం హాలులో సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. కార్యక్రమానికి సంఘం ప్రధాన కార్యదర్శి మేకా రామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అందరికీ ఉచితంగా కంప్యూటర్ బేసిక్స్‌లో సంఘం తరపున శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కొత్త బ్యాచ్ మార్చి 6 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. వివరాలకు 9849566945, 9177661161లో సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెల్యేకు సన్మానం..



మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బేగంపేట్‌లోని మయూరి మార్గ్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సొంత నిధులతో ఈ నెల 17న 40 మంది మహిళలకు కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. కృతజ్ఞతా భావంతో బుధవారం బేగంపేట్‌లో ఎమ్మెల్యే కృష్ణారావును బస్తీ మహిళలు సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి పాల్గొన్నారు.

**- బేగంపేట్, ఫిబ్రవరి 28**

## శివపార్వతుల కల్యాణం



సీ సెక్షన్ కమ్యూనిటీహాల్ సమీపంలోని శ్రీ మార్కండేయ సహిత శివ పంచాయన ఆలయంలో ధ్వజస్తంభం, ఆత్మలింగం, పార్వతి, నందీశ్వర, గణపతి, కుమారస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపనను వేద పండితులు రఘు కిరణాచార్యుల సమక్షంలో నిర్వహించారు. ఐదు రోజుల పాటు మహోత్సవాల్లో భాగంగా బుధవారం శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో ప్రవీణ్‌కుమార్, సంతోష్, రామకృష్ణ, యాదగిరి, మహేష్, రాజేశం దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. **- అడ్డగుట్ట, ఫిబ్రవరి 28**

## ఫెన్సింగ్ తొలగింపు

బేగంపేట్, ఫిబ్రవరి 28: బేగంపేట్ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు కార్పొరేటర్ మహేశ్వరి తెలిపారు. బ్రాహ్మణవాడిలోని లైన్ నం. 8లో కొందరు రోడ్డును ఆక్రమించిన విషయం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. కార్పొరేటర్‌ను సమస్యను పరిశీలించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో కార్పొరేటర్ బుధవారం ఆ ప్రదేశాన్ని పరిశీలించగా ఫెన్సింగ్ వేసిన విషయం నిజమే అని తేలడంతో కార్పొరేటర్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని ఫెన్సింగ్‌ను తొలగించారు. తమ సమస్య పరిష్కారం కావడంతో బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# నిజ జీవితంలో సైన్స్ కీలకం




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 28: ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని ఆంధ్ర మహిళా సభ (ఏఎంఎస్) ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ వుమెన్‌లో సైన్స్ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. 'ఇండిజీనియస్ టెక్నాలజీస్ ఫర్ డెవలప్డ్ ఇండియా' అనే థీమ్‌తో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, గౌరవ అతిథులుగా ఎన్ఐఎన్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ భానుప్రకాశ్‌రెడ్డి హాజరయ్యారు. నిజ జీవితంలో సైన్స్ ఎంతో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సైన్స్ లేని ప్రపంచాన్ని ఊహించుకోలేమన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ డి. చక్రపాణి, కార్యదర్శి డాక్టర్ రజిని, ప్రిన్సిపాల్ డాక్టర్ ఝాన్సీ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రమీల, డాక్టర్ కిరణ్మయి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ అగర్వాల్ పాల్గొన్నారు.

బొల్లారం, ఫిబ్రవరి 28 : సైన్స్ డే దినోత్సవాల్లో భాగంగా బొల్లారం రాష్ట్రపతి నిలయంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఆర్ఎస్‌సీ రిటైర్డ్ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్, సీసీఎంబీ ప్రిన్సిపాల్, శాస్త్రవేత్త డా.బిశ్వజిత్,అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు హాజరయ్యారు. క్విజ్, వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విజేతలను అభినందించి జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది, రాష్ట్రపతి నిలయం అధికారులు రజినీ ప్రియ,సిబ్బంది పాల్గొన్నారు.




సైన్స్ డేను పురస్కరించుకుని సనత్‌నగర్ ప్రభుత్వ పాఠశాల (ఓల్డ్)లో సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రధానోపాధ్యాయురాలు మార్తా ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. వాటర్ ఫిల్టర్, జేసీబీ మోడల్, నిప్పును ఆర్పే యంత్రం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

**- అమీర్‌పేట్, ఫిబ్రవరి 28**




సైన్స్ డే ను పురస్కరించుకొని బోయిన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి బాలు నాయక్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రభాకర్ హాజరయ్యారు. హెచ్ఎం శ్రీధర్ రావు,ఉపాధ్యాయులు సుధ, రాజేశ్వరి,సులోచన, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

**- కంటోన్మెంట్,ఫిబ్రవరి 28**



జాతీయ సైన్స్ డేను పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో 350 ప్రాజెక్టులు విద్యార్థులు ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిరెడ్డి హాజరై మాట్లాడుతూ.. చంద్రయాన్3 ప్రయోగాలతో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించి దేశాన్ని అగ్రగామిగా నిలిపిందన్నారు. **- బొల్లారం,ఫిబ్రవరి 28**



రెజిమెంటల్‌బజార్‌లో ఓ పరీక్షా కేంద్రం వద్ద హాల్ టిక్కెట్ నంబర్లను చెక్ చేసుకుంటున్న విద్యార్థులు



ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తూ లోపలికి అనుమతిస్తున్న అధ్యాపకులు

## సీఎం రేవంత్‌రెడ్డి .. జ్యోతిష్యుడా..?



ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 28 : వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా గెలువనీయబోమని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి మాటలు చూస్తే పరిణతి చెందని నాయకుడిలా కనిపిస్తోందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు అన్నారు. అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డికి ఇంకా ప్రతిపక్ష పాత్రలో ఉన్నట్లే అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ఆయనను రాష్ట్ర ముఖ్యమంత్రివా.. లేక జ్యోతిష్యుడివా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో లేకపోయినా తెలంగాణ గొంతును పార్లమెంట్‌లో బలంగా వినిపించాలంటే రెండంకెల ఎంపీ సీట్లు బీఆర్ఎస్‌కే కట్టబెట్టాలని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI**
**IA No. 861 OF 2022**
**IN**
**A.S. No. 35 OF 2022**
**AND**
**A.S. No. 35 OF 2022**
**Between:**
**Mohammad Kaleemullah Shareef and Another ... Petitioners/ Appellants**
**AND**
**Gajula Vishal Bhaskar Rao ... Respondent/Respondent**
**To, Gajula Vishal Bhasker Rao, S/o. Gajula Prabhakar Rao,**
Aged about 57 years, Occ: Business, R/o. H.No.7-1-277 /445-195/8, Balkampet, S.R. Nagar, Hyderabad.
Please take notice that the petitioners/appellants have filed the above Appeal Suit aggrieved by the judgement passed by the Hon'ble I Additional Junior Civil Judge at Malkajgiri in **OS No. 16 of 2021** for declaration of title and cancellation of **GPA document No.13450/2016** and consequential relief of perpetual Injunction against you for the scheduled premises i.e., all that property residential plot No.42 admeasuring 400 Sq.Yards, in Survey No.274,275 and 276 situated at Rampally (V) and GP, Keesara Mandal , Medchal-Malkajgiri District and **Bounded by:** North: Private Land, South: 30' wide Road, East: Plot No.41, West: Plot No.43.
Therefore, you are hereby informed that If you have got any objection or interest, should appear and file the same before the above said Hon'ble Court on **16-04-2024 at 10:30 AM** through counsel or in person failing which the matter will decided on merits.
(BY ORDER OF THE COURT)
Sd/- **Kota Ramchandra Reddy**, MA.LLM
ADVOCATE
Enrollmont No. AP3267/01
**KOTA LAW ASSOCIATES**
Off: H.No: 40-25411, Raghavendra Nagar, Moula-Ali, Hydorabad-500040.
Cell : 9849325055
email: kotalawassociates@gmail.com